సాక్షి సిద్దిపేట

గురువారం । 8 । ఫిబ్రవరి । 2024



రేపటి నుంచి కూడవెల్లి జాతర

అక్బర్‌పేట భూంపల్లి మండలం కూడవెల్లి రామ లింగేశ్వరాలయంలో శుక్రవారం నుంచి జాతర జరగనుంది. మాఘఅమావాస్య రోజున పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగుతాయి. వివరాలు 8లో ▸



947 మంది బాలల్లో 'స్మైల్'

జిల్లాలో ఇప్పటి వరకు 947 మంది బాలలు వెట్టి నుంచి విముక్తి పొందారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం బాలల జీవితాల్లో వెలుగులు నింపింది. వివరాలు 8లో ▸



కొండెక్కిన కొబ్బరి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో కొబ్బరి కాయల ధరలు కొండెక్కాయి. టెండరు దారులు నిబంధనలను విస్మరించి అధిక ధరలకు అమ్ముతున్నారు. వివరాలు 9లో ▸

న్యూస్‌రీల్

అభివృద్ధి పనులు భేష్
మర్కూక్‌లో ఢిల్లీ బృందం కితాబు



విద్యార్థులతో మాట్లాడుతున్న బృందం సభ్యులు

మర్కూక్(గజ్వేల్): మండలంలో చేపట్టిన అభి వృద్ధి పనులు బాగున్నాయని ఢిల్లీ అధికారుల బృందం కితాబిచ్చింది. బుధవారం మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం, వైకుంఠధా మం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్సరీ, రైతువేదికను మండల ప్రత్యేక అధికారి కౌసల్య దేవితో కలిసి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు ఈశ్వర్ సెంగ్రే, లిల్లీపాల్ అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మండల పరిషత్ కార్యా లయంలో సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే తర హాలో ఢిల్లీలో చేపట్టే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో బృందం సభ్యులు మీనా, అరవింద్ భగత్, బిస్వే, ప్రేమ్నాద్, మౌస్మితి, ఎంపీఓ రాజలింగం పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి బీజేపీ అధికార ప్రతినిధి
మైనంపల్లి సమక్షంలో చేరిక



మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మచ్చ శ్రీనివాస్

దుబ్బాకటౌన్: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరారు. దుబ్బాక నియోజకవర్గం ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షం లో హస్తం గూటికి చేరారు. మచ్చ శ్రీనివాస్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకుడు కీసరి శ్రీనివాస్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మచ్చ శ్రీని వాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని భావించి పార్టీలో చేరినట్లు తెలి పారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతా నికి కృషి చేస్తానన్నారు.

ఎంపీ ఎన్నికల యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా శ్రవణ్‌కుమార్



శానగొండ శ్రవణ్ కుమార్

బెజ్జంకి(సిద్దిపేట): కరీంన గర్, మెదక్ పార్లమెంట్ స్థానాలకు యూత్ కాం గ్రెస్ ఇన్‌చార్జిగా మండ లంలోని చిలాపూర్‌కు చెందిన శానగొండ శ్రవణ్ కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు సల్ల నరేష్ బుధవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. తన నియామకానికి సహ కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు శివసేనారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

వరి.. జోరు
రికార్డు స్థాయిలో సాగు

- సీజన్ ముగిసినా కొనసాగుతున్న నాట్లు
- ఇప్పటికే 3.50 లక్షల ఎకరాల్లో పంట
- గతేడాదితో పోలిస్తే పెరగనున్న విస్తీర్ణం
- గోదావరి జలాల విడుదలే కారణం

జిల్లా మరో రికార్డును సొంతం చేసుకోబోతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనా యక సాగర్‌లతో రిజర్వాయర్ల ఖిల్లాగా అవత రించిన జిల్లా.. నేడు వరి సాగు కోటగా మారు తోంది. మున్నెన్నడూలేని విధంగా యాసంగిలో రికార్డుస్థాయిలో వరి సాగవుతోంది. ఇప్పటికే 3.50లక్షలకుపైగా ఎకరాల్లో సాగవుతోంది. గతేడాది 3.48లక్షల ఎకరాల్లోనే సాగు అవగా.. ఈసారి మించిపోయేలా ఉంది. వరి నాట్లు సాధారణంగా జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాల్సి ఉండగా, ఇంకా కొనసాగుతుండటం గమనార్హం.

గజ్వేల్: జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌కు సంబం ధించి 3.70లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగులోకి వస్తాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. కానీ ఇప్పటికే వరి 3.50లక్షల ఎకరాల్లో, మొక్కజొన్న 19705, శనగ 453, వేరుశనగ 734, పొద్దు తిరుగుడు 8524, స్వీట్ కార్న్ 270, ఇతర పంటలు మరో 400ఎకరాల్లో సాగులోకి వచ్చాయి. ఈ లెక్కన ఇప్పటికే 3.80లక్షల ఎకరాలకుపైగా పంటలు సాగులోకి వచ్చాయన్నమాట. వరి సాగు రికార్డుస్థాయిలో సాగటం విశేషం. 50టీఎంసీల సామర్థ్యం కలిగిన మల్లన్నసాగర్, 15టీఎంసీల సామర్థ్యం కలిగిన కొండపోచమ్మసాగర్, మరో 3టీఎంసీల సామర్థ్యమున్న రంగనాయకసాగర్ లతో సిద్దిపేట జిల్లా రిజర్వాయర్ల ఖిల్లాగా ఆవిర్భ వించిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వాయర్ల కారణంగా జిల్లాలో భూగర్భ జలమట్టం గణనీ యంగా పెరగాయి. అంతేకాక రంగనాయకసాగర్ రిజర్వాయర్ ద్వారా కాల్వలకు, కొండపోచమ్మసా గర్ కాల్వ నుంచి కూడవెల్లి వాగుకు గోదావరి జలా లను విడుదల చేయడటం కూడా సాగు పెరగడా నికి కారణమైందని చెప్పాలి.

హల్దీకి సైతం నీటి విడుదల?

జిల్లాలోని మరో ప్రధాన వాగు హల్దీకి నీటిని విడు దల చేసే అవకాశముంది. నిజానికి జనవరి నెలా ఖరులోగా వరినాట్లు వందశాతం పూర్తి కావాలి.



గజ్వేల్ మండలంలో వరి నాట్లు

కానీ జిల్లాలో రైతులు నాట్లు వేస్తూనే ఉన్నారు. ఇప్పటికే 3.50లక్షల ఎకరాల వరకు వరి సాగులోకి రాగా, మరింతగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. మున్నెన్నడూలేనివిధంగా వరినాట్లు సాగుతుండ టం వల్ల వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. తాజాగా జగదేవ్‌పూర్‌లో వరి నాట్ల తీరును జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ స్థానిక వ్యవసాయాధికారి వసంతరావుతో కలిసి పరిశీలించారు. ఇదిలా ఉంటే.. ముందుగా వేసిన వరికి ఇప్పటికే మొగి పురుగు తెగులు ఆశించడం రైతులను కుంగదీస్తున్నది. వేలాది ఎకరాల్లో పం టకు నష్టం వాటిల్లింది. సకాలంలో తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ సూచిస్తోంది.

ఎండలు ముదిరితే కష్టమే

జిల్లాలో ఊహించిన విధంగా వరి సాగవుతున్న వేళ... రాబోవు రోజుల్లో ఎండలు ముదిరి విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే పరిస్థితి ఏమిటనేది చర్చనీయాంశంగా మారుతోంది. ప్రస్తుతం జిల్లాల్లో కాల్వలతో పోలిస్తే బోరుబావు లతోనే సింహభాగం బోరుబావుల ఆధారంగానే వరిని సాగు చేశారు. సరఫరాలో ఇబ్బందులు వస్తే రైతులకు కష్టాలు తప్పవు. ఈ పరిస్థితి రాకుండా సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

ముగించాలని సూచించాం



సాధారణంగా జనవరిలోనే వరి నాట్లు పూర్తి కావాలి. కానీ ఇంకా నాట్లు వేస్తు న్నారు. జగదేవ్‌పూ ర్‌లో స్వయంగా పరి శీలించాను. ఇంకా ఎంతోమంది నాట్లు వేయ డానికి సిద్ధపడుతున్నారు. ఇక ముగించాలని సూచించాం. దిగుబడులు ఆలస్యంగా వస్తే... వడగళ్ల వాన ప్రమాదముంటుందని చెప్పాం. ముందుగా వేసిన వరికి మొగి పురుగు తెగులు కనిపిస్తున్నది. నివారణకు క్షేత్రస్థాయిలో సూచనలు చేస్తున్నాం.

– శివప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి

బినామీలకు చెక్

- రేషన్ డీలర్ల అక్రమాలపై ఆరా
- రేషన్ షాపుల్లో సామాజిక తనిఖీలు
- ఈ నెల 20 వరకు పరిశీలన
- పౌరసరఫరాల శాఖకు నివేదిక
- జిల్లాలో 684 రేషన్ దుకాణాలు

సాక్షి, సిద్దిపేట: బినామీ రేషన్ డీలర్లు, అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం నడుంబిగించింది. అం దులో భాగంగానే రేషన్ షాపుల్లో సామాజిక తనిఖీ లను చేపట్టాలని పౌరసరఫరాల శాఖ ఆదేశించిం ది. ఇటీవల జిల్లాలో తనిఖీలను ప్రారంభించారు. ఈ నెల 20 వరకు తనిఖీలు చేసి రిపోర్ట్‌ను పౌరసర ఫరాల శాఖకు అందించనున్నారు. బినామీల ద్వారా రేషన్ షాప్‌ల నిర్వహణ, సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకోనున్నారు. త్వరలో సివిల్ సప్లయ్ మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహించనున్నారు.

డీలరే నిర్వహిస్తున్నరా? లేకా?..

స్థానిక డిప్యూటీ తహసీల్దార్ పర్యవేక్షణలో సామాజిక తనిఖీలు చేపడుతున్నారు. ప్రతి రేషన్ షాపును క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి నివేదికను ప్రభు త్వానికి సమర్పించాలని పేర్కొంటున్నారు. రేషన్ షాప్‌ను సంబంధిత డీలరే నిర్వహిస్తున్నారా..? లేక వేరే వ్యక్తి నిర్వహిస్తున్నారా?, డీలర్ మృతి చెం దిన చోట ఆయన కుటుంబ సభ్యులు కాకుండా వేరేవారు నిర్వహిస్తున్నారా? అనే అంశాల పై కార్డు దారులను అడిగి తెలుసుకుంటున్నారు. అలాగే సమయ పాలన పాటిస్తున్నారా? తూకం సరిగా ఇస్తున్నారా? బియ్యానికి డబ్బులు తీసుకుంటు న్నారా అని అడిగి తెలుసుకుంటున్నారు. ఈ పాస్ యంత్రంలో ఎవరెవరి వేలి ముద్రలున్నాయి అని పరిశీలిస్తున్నారు.

పక్కాగా జరిగేనా?

పలువురు రేషన్ డీలర్లు ఇతర పనులు చేసుకుంటుం డగా, కొందరు పట్టణ ప్రాంతాల్లో ఉంటూ రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారాలు చేసుకుంటున్నట్లు సమా చారం. మహిళలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో పలు ప్రాంతాల్లో మహిళలకు డీలర్ షాపులు మం జూరు చేశారు. కానీ వారి స్థానంలో కుటుంబ సభ్యులు, ఇతరులు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. పలు చోట్ల యువతుల పేర్లపై రేషన్‌షాపులు తీసుకు న్నారు. వారు వివాహాలు చేసుకొని వెళ్లిపోవడంతో ఆయా షాపులను ఇతరులు నిర్వహిస్తున్నట్లు సమా చారం. ఈపాస్ యంత్రంలో వేలి ముద్రలు ఎంత మందివి ఉన్నాయన్న వివరాలు సైతం పరిశీలిస్తు న్నారు. వీటిపైన ప్రత్యేక దృష్టి పెడితే బినామీ డీలర్లు బయటపడే అవకాశం ఉంటుంది.



బెజ్జంకిలో సామాజిక తనిఖీ చేస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

2,91,437 రేషన్ కార్డులు

జిల్లాలో 26 మండలాల్లో 684 రేషన్ షాపులు ఉం డగా అందులో ఇన్‌చార్జిల ద్వారా సుమారు 40కి పైగా కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 2,91,437 రేషన్ కార్డులుండగా అందులో అంత్యో దయ కార్డులు18,378, ఆహార భద్రతా కార్డులు 2,72,977, అన్నపూర్ణ కార్డులు 82 ఉన్నాయి.

స్వయంగా పరిశీలిస్తున్నాం



ఈ నెల 20 వరకు సామాజిక తనిఖీలు జరగుతాయి. ఆయా మండలాల్లో సివిల్ సప్ల య్ డిప్యూటీ తహసీ ల్దార్లు తనిఖీలు చేస్తు న్నారు. జిల్లా వ్యాప్తంగా పలు రేషన్ షాప్‌లను స్వయంగా వెళ్లి సామాజిక తనిఖీల్లో పాల్గొం టున్నా. రేషన్ షాప్‌ను సంబంధిత డీలర్ నిర్వ హించాలి. లేనట్లయితే చర్యలు తప్పవు.

– తనూజ, డీఎస్‌ఓ

పల్లెలన్నీ మెరవాలి

- స్వచ్ఛత వెల్లివిరియాలి
- ప్రత్యేక అధికారులు శ్రద్ధ చూపాలి
- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

హుస్నాబాద్‌రూరల్: పల్లెలన్నీ స్వచ్ఛతగా మెర వాలని, ఆ దిశగా ప్రత్యేక అధికారులు పని చేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు బుధవారం ప్రారంభ మయ్యాయి. ఈ నేపథ్యంలో నాగారం, మహ్మ దాపూర్ గ్రామాలను అదనపు కలెక్టర్ సందర్శిం చారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వీధులు తిరిగి పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. ఈ నెల 15 వరకు చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమా లను ప్రజల సహకారంతో విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధికి గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలోనే పనుల ప్రణాళికలను తయారు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో డీపీఓ దేవకీదేవి, బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికా రిని సరోజన, ఎంపీపీ మానస, ఎంపీడీఓ రాఘ వేంద్రరెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీఓ సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.



నాగారం పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

జాతర ఘనంగా నిర్వహిద్దాం



ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేటజోన్: మాఘ అమావాస్య సందర్భంగా ఈనెల 9నుంచి జరిగే పుల్లూరు లక్ష్మీనర్సింహ స్వామి జాతర ఘనంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆలయ అర్చకులు, గ్రామ నాయకులు కలిసి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భం గా హరీశ్‌రావు మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యం గా నీటివసతి, విద్యుత్, అత్యవసర వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయాన్ని ఇప్పటికే రూ.3.5 కోట్లతో అభివృద్ధి చేసినట్టు పేర్కొన్నారు. మరో రూ.50 లక్షలు మంజూరు అయ్యాయని వాటితో భక్తుల కోసం ధర్మ శాలలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో అర్చ కులు రంగాచారి, మాజీ సర్పంచ్ నరేశ్, నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతిని సద్వినియోగం చేసుకోండి

ఎస్పీడీసీఎల్ సీజీఎం ఎనర్జీ ఆడిట్ రంగనాథ్‌రాయ్



అనుసంధాన ప్రక్రియను పరిశీలిస్తున్న రంగనాథ్‌రాయ్

గజ్వేల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి పథకాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీడీసీఎల్ సీజీఎం (ఎనర్జీ ఆడిట్) రంగనాథ్‌రాయ్ అన్నారు. బుధవారం గజ్వేల్ డివిజన్‌కు ప్రత్యేకాధికారిగా వచ్చిన సందర్భంగా రంగనాథ్‌రాయ్ గృహజ్యోతి పథకం వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలలో భాగ మైన గృహజ్యోతి పథకం అమలు ప్రక్రియకు విద్యుత్ శాఖ అధికారులు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తెలుపు రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం వర్తిస్తుంద న్నారు. ఈ పథకం కేవలం గృహ విద్యుత్ విని యోగదారులకు మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా విద్యుత్ సిబ్బంది బిల్లింగ్ మిషన్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను నమోదు చేయనున్నట్లు తెలి పారు. తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు నంబర్లకు అనుసంధానం చేయనున్నారని, విద్యుత్ మీటర్ ఇంటి యజమాని పేరుపై ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆ ఇంట్లో అద్దెకున్న వారి రేషన్‌కార్డు, ఆధార్‌కా ర్డుతో విద్యుత్ సర్వీస్‌కు అనుసంధానం చేస్తు న్నామన్నారు. దీని వల్ల అద్దెకుంటున్న వారికి కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వర్తిస్తుందని తెలిపారు. ఈనెల 15లోపు అర్హులైన గృహ విద్యుత్ వినియోగదారుల వివరాలు వారి విద్యుత్ సర్వీస్ నంబర్లతో అనుసంధానం చేస్తా మన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ విద్యుత్ శాఖ డీఈ భానుప్రకాశ్, ఏడీఈ జగదీశ్‌ఆర్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ కలెక్టరేట్: ఆదర్శ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు డీఈఓ రాధాకిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీక రణ ఇప్పటికే ప్రారంభమైందని.. ఈనెల 22వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. అడ్మిషన్ ఫీజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఈడబ్ల్యూ ఎస్ విద్యార్థులకు రూ. 125, ఓసీలకు రూ. 200 ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించిన పరీక్ష ఏప్రిల్ 7న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

టెన్త్‌లో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి
- విద్యార్థులను సంసిద్ధులను చేయాలి
- డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): టెన్త్ వార్షిక పరీక్షల్లో విద్యా ర్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ శ్రీనివా స్‌రెడ్డి కోరారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని మోడల్ స్కూల్‌లో దుబ్బాక డివిజన్‌లోని ఐదు మండలాలకు చెందిన ఎంఈఓలు, హెడ్‌మాస్టర్లతో కలిసి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... టెన్త్ చదువుతున్న విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వ హించాలని ఆదేశించారు. అలాగే ఆదివారం మధ్యాహ్నం వరకు విద్యార్థులకు ప్రత్యేక తరగ తులు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకో వాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందేలా ప్రత్యేక చొరవ తీసుకో వాలని కోరారు. ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల మౌలిక వసతులపై చర్యలు తీసుకోవాల న్నారు. ప్రతి పాఠశాలలో ప్రణాళికాబద్ధంగా విద్యా ర్థులకు మెరుగైన విద్యాబోధన చేస్తూనే వార్షిక పరీ క్షల కోసం సంసిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించడానికి ప్రతి ఉపాధ్యాయుడు అవిరళ కృషి చేయాల్సి ఉం టుందన్నారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలతాలను సాధించి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మిరుదొడ్డి, దుబ్బాక, అక్బర్‌పేట–భూంపల్లి మండ లాల ఇన్‌ఛార్జి ఎంఈఓ జోగు ప్రభుదాసు, దౌల్తాబాద్ ఎంఈఓ వనం నర్సవ్వ, ఐదు మండలా లకు చెందిన మండల నోడల్ అధికారులు ప్రవీణ్ బాబు, అంజయ్య, చక్రపాణి, నర్సయ్య, కనక రాజు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ లత, మోడల్ స్కూల్ హెడ్‌మాస్టర్ భారతీ దేవి, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఆయా మండలాలకు చెందిన ఉన్నత పాఠశాలల హెడ్‌మాస్టర్లు పాల్గొన్నారు.

భారీగా ఎస్‌ఐల బదిలీ



సిద్దిపేటకమాన్: సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలోని పలు పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఎస్‌ఐలు బదిలీ అయ్యారు. పోలీసు శాఖ ఉన్నతాధికారులు బుధ వారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారి వివరాలు..

అధికారి (ఎస్‌ఐ) పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ అయిన స్థానం
బి.బాలకృష్ణ	సీఎస్‌బీ, సిద్దిపేట కమిషనరేట్	చిన్నకోడూర్ పీఎస్
యు.భాస్కర్‌రెడ్డి	చేర్యాల, పీఎస్, సిద్దిపేట	రాజగోపాల్‌పేట,సిద్దిపేట
పి.శ్రీనివాస్	సిద్దిపేట, టూటౌన్	కుకునూర్‌పల్లి పీఎస్
జె.కృష్ణారెడ్డి	మద్నూర్, కామారెడ్డి	బెజ్జంకి, సిద్దిపేట
బి.పరశురాములు	గజ్వేల్‌టౌన్,సిద్దిపేట	మిరుదొడ్డి, సిద్దిపేట
జి.అపూర్వరెడ్డి	సీసీఆర్‌బీ, సిద్దిపేట	సిద్దిపేట రూరల్ పీఎస్
వి.వెంకట్‌రెడ్డి	సిద్దిపేట టూటౌన్	సిద్దిపేట త్రీటౌన్
ఏ.మోహన్‌రెడ్డి	రాజగోపాల్‌పేట పీఎస్	సీసీఆర్‌బీ, సిద్దిపేట
పి.మధుసూదన్‌రెడ్డి	సిద్దిపేట త్రీటౌన్	సిద్దిపేట వన్‌టౌన్
బి.సుభాష్‌గౌడ్	చిన్నకోడూర్ పీఎస్	సీసీఎస్ సిద్దిపేట
జి.నరేందర్‌రెడ్డి	బెజ్జంకి పీఎస్, సిద్దిపేట	గజ్వేల్ టౌన్ పీఎస్
వి.రవికాంత్‌రావు	మెదక్ టౌన పీఎస్	భూంపల్లి పీఎస్, సిద్దిపేట
మధుకర్‌రెడ్డి	సీసీఎస్ కరీంనగర్	మర్కూక్ పీఎస్, సిద్దిపేట
టి.శ్రీరాంప్రేమ్‌దీప్	వీఆర్, కామారెడ్డి	దౌల్తాబాద్ పీఎస్, సిద్దిపేట
జె.శివకుమార్	నర్సాపూర్ పీఎస్, మెదక్	సిద్దిపేట టౌన్ పీఎస్
పుష్పరాజ్	కుకునూర్‌పల్లి, పీఎస్	నర్సాపూర్ పీఎస్, మెదక్
వి.హరీశ్	చేగుంట పీఎస్, సిద్దిపేట	మెదక్ టౌన్ పీఎస్
ఎన్.మధుసూదన్‌గౌడ్	వెయిటింగ్ డీఐజీ కార్యాలయం	డీసీఆర్‌బీ మెదక్

క్లుప్తంగా

మాజీ సర్పంచ్‌కు హరీశ్‌రావు పరామర్శ



వెంకట్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుంటున్న హరీశ్‌రావు

నంగునూరు(సిద్దిపేట): వెంకటాపూర్ మాజీ సర్పంచ్ భర్త, బీఆర్‌ఎస్ నాయకుడు ఎల్లంకి వెంకట్‌రెడ్డిని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు బుధవారం ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయనపై నాలుగు రోజుల కిందట గుర్తు తెలియని దుండగులు దాడి చేయగా అపస్మారక స్థితికి చేరుకుంటే హైదరాబాద్‌లోని ఓఆస్పత్రిలో చేర్పించడం తెలిసిందే. కాగా, ఆరోజు అర్ధరాత్రి అక్రమంగా ఇసుక అక్రమార్కులు అతని తలపై ఇనుప రాడ్డుతో బాది రోడ్డు ప్రమాదం జరిగినట్లుగా చిత్రీకరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దాడి చేసిన దుండగులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

గంజాయి విక్రేతల అరెస్టు



మాట్లాడుతున్న సీఐ శ్రీను

మద్దూరు(హుస్నాబాద్): గంజాయి విక్రేతలను టాస్క్‌ఫోర్స్, పోలీసులు అరెస్టు చేయగా అందులో ఓ మైనర్ కూడా ఉన్నాడు. వారి నుంచి మత్తుపదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. బుధవారం మద్దూరు మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో సీఐ ఎల్.శ్రీను విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. తమకు అందిన సమాచారం మేరకు దూల్మిట్ట జగ్గన్నకుంట వద్ద అదే గ్రామానికి చెందిన చిలుక ఉదయ్‌కుమార్, బోయిని భాను, ఓ మైనర్ గంజాయిని పీలుస్తూ పలువురికి అమ్మేందుకు సిద్ధమయ్యారు. జిల్లా టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు మూకుమ్మడిగా దాడి చేసి వారి వద్ద 15 గ్రాముల గంజాయి, దాన్ని పీల్చేందుకు ఉపయోగించే పేపర్‌లు, ఇతర వస్తువులను, రెండు ఫోన్‌లు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ తరలించారు. గంజాయిని పట్టుకున్న మద్దూరు పోలీసులను ఆయన అభినందించి రివార్డుల కోసం సిఫారసులు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మద్దూరు ఎస్‌ఐ షేక్ యూనూస్ అహ్మద్ అలీ ఉన్నారు.

బిల్డింగ్ పైనుంచి పడి యువతి మృతి

కొండపాక(గజ్వేల్): ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి పడి యువతి మృతిచెందింది. ఈ సంఘటన కొండపాక మండలం దుద్దెడలో చోటుచేసుకుంది. త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. చేర్యాల మండలం శాబష్‌గూడెం గ్రామానికి చెందిన ఉల్లంపల్లి పోశవ్వ పెద్ద కూతురు కవితను కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన రమేష్‌తో వివాహం జరిపించారు. ఇక్కడ జరిగే బ్రహ్మోత్సవాల జాతర చూసేందుకు ఈనెల 5న చిన్నకూతురు శ్రీలత(25) వచ్చింది. బుధవారం అక్కబావతో కలిసి శివపార్వతుల కల్యాణోత్సవం చూసి వచ్చారు. అయితే వారు నూతనంగా నిర్మిస్తున్న ఇంటి పనుల్లో సహకరిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి జారిపడగా తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

947 మంది బాలల్లో ‘స్మైల్’

వెట్టి నుంచి విముక్తి ... ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంతో వెలుగులు

సిద్దిపేటరూరల్: బాలల పరిరక్షణ కమిటీ చేపడుతున్న ఆపరేషన్ స్మైల్ బాలల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. వివిధ కారణాలతో చదువు మానేసి.. కార్మికులుగా మారిన బాలలను వెట్టి నుంచి విముక్తి కల్పించడంతో పాటు మంచి భవిష్యత్ అందిస్తోంది. పనులు చేస్తున్న బాలలను గుర్తించేందుకు ప్రభుత్వం 2014లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

పలు శాఖల భాగస్వామ్యంతో తనిఖీలు..

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్, కార్మిక, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు భాగస్వాములై బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్కడైనా 18 ఏళ్ల లోపు బాలలు పనులు చేస్తూ కనిపిస్తే, వెట్టి నుంచి విముక్తి కల్పిస్తున్నారు. వారి పరిస్థితులకు అనుగుణంగా సమీపంలోని పాఠశాలల్లో చేర్పించి, చదువుకునేలా ప్రోత్సహిస్తున్నారు. గుర్తించిన బాలలను విధిగా పాఠశాలలకు పంపించేలా వారి తల్లిదండ్రులతో అంగీకార పత్రాలు రాయించుకుంటారు.



వివరాలు సేకరిస్తున్న ఐసీపీఎస్ సిబ్బంది

గత నెలలో 85 మంది

జిల్లా వ్యాప్తంగా గత నెల జనవరిలో చేపట్టిన తనిఖీల్లో 85 మంది బాలకార్మికులను గుర్తించారు. వీరిలో 45 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉండగా, 30 మంది తెలంగాణకు చెందిన వారిని గుర్తించారు. వీరి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి వారిని వారి ప్రాంతాలకు అప్పగించారు.

ఇప్పటివరకు 947 మంది గుర్తింపు

ఇప్పటి వరకు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరిట అన్ని పని ప్రాంతాల్లో 946 మంది బాలలను గుర్తించారు. వీరిలో 772 మంది బాలురు ఉండగా, 174మంది బాలికలు ఉన్నారు. వీరిలో భిక్షాటన చేస్తున్న వారు 49 మంది, వీధి బాలలు 26, బస్టాండ్‌ల వద్ద తిరిగే వారు 16 మంది, అనాథ పిల్లలు 10 మంది, బడిబయట పిల్లలు(డ్రాపౌట్స్) 72 మందిని గుర్తించారు.



ఇటుక బట్టీల వద్ద వివరాలు సేకరిస్తున్న అధికారులు

బాలలను పనిలో పెట్టుకోవద్దు



పరిశ్రమలు, దుకాణాల్లో, యజమానులు ఎవరైనా బాలలను పనిలో పెట్టుకుంటే యజమానులతో పాటుగా తల్లితండ్రులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. వలస కార్మికులకు చెందిన పిల్లలు ఉంటే పని ప్రదేశం వద్దనే వారి భాషలో చదువు చెప్పించే విధంగా యజమానులు చొరవ తీసుకోవాలి. దీనికి సంబంధించి ఎలాంటి సహాయమైనా తమ శాఖనుంచి అందిస్తాం.

– రాము, జిల్లా బాలల సంరక్షణ అధికారి

చెట్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- ఆ సమయంలో 30 మంది ప్రయాణికులు
- 23 మందికి గాయాలు, అందులో ఏడుగురికి తీవ్ర గాయాలు
- ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు
- రాళ్లకత్వ గ్రామంలో ఘటన
- అతి వేగమే ప్రమాదానికి కారణమా?



గాయపడిన కండక్టర్ పోచయ్య



చెట్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

జిన్నారం(పటాన్‌చెరు): అతివేగానికి ఆర్టీసీ బస్సు అదుపు తప్పి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో 23 మంది గాయపడ్డారు. అందులో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన జిన్నారం మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు, ప్రయాణికుల కథనం ప్రకారం.. నర్సాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఇక్కడి నుంచి ఉదయం 7 గంటలకు 30 మంది ప్రయాణికులతో పటాన్‌చెరుకు బయలుదేరింది. రాళ్లకత్వ దాటిన తర్వాత వచ్చిన ఒక మలుపు వద్ద బస్సు వేగానికి అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో 23 మందికి గాయాలయ్యాయి. అందులో డ్రైవర్ ఎరుకలి బుచ్చయ్య, కండక్టర్ పోచయ్య, ఇమాంనగర్‌కు చెందిన చిద్రుప్ప పద్మ, సోలక్‌పల్లికి చెందిన ఇంద్రేశం అక్షిత్‌గౌడ్, నల్లగండ్ల సాయి, నల్లగండ్ల సంజన, సికింద్రాబాద్‌కు చెందిన రాజమన్నోళ్ల లక్ష్మిలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆస్పత్రికి, మరికొంత మందిని ఇంద్రేశంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. కాగా.. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ విజయారావు తెలిపారు. క్షతగాత్రులను డీఎస్పీ పురుషోత్తంరెడ్డి, సీఐ వేణుకుమార్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం దైవాదీనం, డిపో మేనేజర్ మాధవి, పలువురు రాజకీయ పార్టీల నేతలు పరామర్శించారు.

బస్సు వేగంగా వెళ్తుంది

బస్సు రోజూ వేగంగా వెళ్తోంది. ఈ విషయాన్ని చాలాసార్లు ఆర్టీసీ అధికారులకు చెప్పాం. అయినా పట్టించుకోలేదు. వేగంగా బస్సు వెళ్తుండటాన్ని కళ్లారా చూశా. గ్రామాల నుంచి వెళ్తున్న సమయంలో డ్రైవర్లు వేగాన్ని తగ్గించాలి.

: మల్లేశ్, ప్రత్యక్ష సాక్షి, రాళ్లకత్వ

స్టీరింగ్ నట్టు ఊడిపోయింది

స్టీరింగ్ నట్టు ఊడిపోవటంతో బస్సు కంట్రోల్ కాలేదు. దీంతో చెట్టుకు ఢీకొంది. ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. నా అభిప్రాయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తా.

: బుచ్చయ్య, డ్రైవర్

అప్పులు తీర్చే మార్గం లేక..

గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య



కృష్ణాగౌడ్ (ఫైల్)

రాయపోలు(దుబ్బాక): ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన రాయపోలు మండలం బేగంపేటలో చోటుచేసుకుంది. ఎస్సై అరుణ్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బయ్యారం కృష్ణాగౌడ్ (32) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రెండేళ్ల క్రితం ప్రైవేటు బ్యాంకులో లోన్ తీసుకుని ఇల్లు కట్టాడు. కిస్తీలు కట్టేందుకు సతమతమవుతున్నాడు కొంతకాలంగా దిగాలుగా ఉంటున్నాడు. మంగళవారం ఉదయం తూప్రాన్‌కు వెళ్తున్నట్లు చెప్పి బయటికెళ్లి గడ్డి మందు తాగాడు. మధ్యాహ్నం ఫోన్ చేసి భార్య వర్షకు అప్పులు తీర్చే మార్గం దొరక్క జీవితంపై విరక్తితో ఈ ఘాతుకానికి పాల్పడ్డానని చెప్పాడు. వెంటనే ఇంటికి తిరిగొచ్చి వాంతులు చేసుకుంటే వెంటనే గ్రామస్తుల సహాయంతో గజ్వేల్ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భార్య మృతిని తట్టుకోలేక.. మద్యానికి బానిసై



నర్సింలు(ఫైల్)

గజ్వేల్‌రూరల్: ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండల పరిధిలోని బూర్గుపల్లిలో చోటు చేసుకుంది. గజ్వేల్ ఎస్‌ఐ పరుశురాం తెలిపిన వివరాల ప్రకారం ... గ్రామానికి చెందిన జనగామ నర్సింహులు(33) భార్య ఏడాది క్రితం మృతి చెందింది. ఆమె మృతిని తట్టుకోలేక మానసిక వేదన గురైన అతను మద్యానికి బానిసయ్యాడు. బుధవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులిచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

మద్యం తాగొద్దన్నందుకు..

మనోహరాబాద్(తూప్రాన్): మద్యం తాగొద్దన్నందుకు వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన దీపక్ భారతి (35) తన కుటుంబంతో కలిసి మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో అద్దె కుంటున్నాడు. ఇక్కడే ఓ పరిశ్రమలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతను మద్యానికి బానిసయ్యాడు. కుటుంబసభ్యులు తాగొద్దన్నందుకు గాను మనస్తాపం చెంది బుధవారం అద్దె ఇంట్లో సీలింగ్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య పూజ, ఇద్దరు కుమారులున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

పెళ్లి కావడం లేదని తనువు చాలించాడు

నంగునూరు(సిద్దిపేట): పెళ్లి కావడం లేదని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. కోనాయిపల్లికి చెందిన రజినీకర్‌రెడ్డి (38) హైదరాబాద్‌లో ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా ఉద్యోగం చేస్తున్నాడు. వివాహం కావడం లేదని బాధతో మద్యానికి బానిసయ్యాడు. రెండు రోజుల కిందట గ్రామానికి చేరుకున్న అతడు శివారు ప్రాంతంలోని నిమ్మ బాల్‌రెడ్డి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం అందులో మృతదేహాన్ని గుర్తించిన జిడ్డి ప్రవీణ్ పోలీసులకు సమాచారం అందించారు. వారు.. గుర్తు తెలియని వ్యక్తి మృతి కేసుగా నమోదు చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా అదే గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

బావిలో దిగిన ఎస్‌ఐ

మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటంతో గ్రామస్తులు బావిలోకి దిగేందుకు ముందుకు రాలేదు. దీంతో ఎస్‌ఐ మోహన్‌రెడ్డే ముందుకొచ్చి అందులో దిగి సిబ్బంది సహాయంతో బయటకు తీశారు.

గుండెపోటుతో 8వ తరగతి విద్యార్థిని కన్నుమూత

- తడ్కపల్లిలో ఘటన



లాక్షణ్య(ఫైల్)

సిద్దిపేటఅర్బన్: ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని గుండెపోటుతో కన్నుమూసింది. ఈ ఘటన సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లిలో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన అంబటి మహేశ్ కూతురు లాక్షణ్య (13) సిద్దిపేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. మంగళవారం రాత్రి జ్వరంతో బాధపడుతుండగా తల్లిదండ్రులు మాత్ర వేస్తే మరుసటి రోజు ఉదయం వరకు తగ్గింది. అప్పుడే టిఫిన్ చేసి ఇంట్లోనే కూర్చుంది. కాసేపటికి బాత్‌రూంకు వెళ్లింది ఎంతకీ బయటికి రాకపోయే సరికి తల్లిదండ్రులు వెళ్లి చూస్తే అపస్మారక స్థితిలో కనిపించింది. వెంటనే సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు అప్పటికే బాలిక మృతిచెందిందని, తీవ్రమైన గుండె పోటు రావడంతోనేనని తెలిపారు.

చికెన్ షాప్‌లో చోరీ

సిద్దిపేటకమాన్: చికెన్ షాపులో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఈ సంఘటన సిద్దిపేట పట్టణంలో చోటు చేసుకుంది. టూటౌన్ సీఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టసాగర్‌కు చెందిన భూసాని సుధాకర్ హౌజింగ్ బోర్డు కాలనీలో చికెన్ షాపును నిర్వహిస్తున్నాడు. మాంసం అమ్మిన నగదు కౌంటర్‌లో పెట్టి బుధవారం మధ్యాహ్నం బయటకు వెళ్లి తిరిగొవచ్చి చూస్తే అందులో ఉన్న రూ.3.40 లక్షలు కనిపించలేదు దీంతో చోరీకి గురైనట్లు గుర్తించాడు. వెంటనే వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తులో ఉంది.



పూదోటలా.. కొత్తిమీర పూత

ఈ చిత్రంలో కనిపిస్తున్నది పూదోట అనుకుంటే పొరపాటు పడినట్లే. గ్రామాల్లో పత్తి పంట అనంతరం నీటి లభ్యత ఉన్న రైతులు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. అందులో భాగంగానే మండల పరిధిలోని బోరేగావ్ గ్రామ శివారులో ఓ రైతు కొత్తిమీర సాగు చేపట్టాడు. ప్రస్తుతం పూత కాయడంతో పూదోటలా కనిపించి అందరినీ ఆకట్టుకుంటోంది.

– ఝరాసంగం(జహీరాబాద్)

రేపటి నుంచి కూడవెల్లి జాతర



కూడవెల్లి శ్రీరామలింగేశ్వరస్వామి మూలవిరాట్



విద్యుత్ దీపాల కాంతుల్లో మెరుస్తున్న దేవాలయం

దుబ్బాకరూరల్: అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కూడవెల్లి రామలింగేశ్వరాయంలో ప్రతి సంవత్సరం మాఘఅమావాస్య రోజున పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది. శుక్రవారం మాఘఅమావాస్య కావడంతో ఆరోజు ఘనంగా ప్రారంభమవుతాయి. సరిహద్దు జిల్లాలైన మెదక్, సంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్, రాజన్నసిరిసిల్లా జిల్లా, కరీంనగర్ జిల్లాలకు చెందిన భక్తులతోపాటు సరిహద్దు రాష్ట్రాలకు చెందిన వారు సైతం భారీ సంఖ్యలో తరలి వస్తారు. ఐదు రోజుల వరకు ఉత్సవాలు జరుగుతాయి. కూడవెల్లికి తూర్పు దిక్కున పెద్ద వాగు, పడమర వైపు చిన్నవాగు ఉంటాయి. ఇవి ఉత్తర దిశన ప్రవహిస్తాయి. రాముడు రావణ సంహరణ చేసి తిరుగు ప్రయాణంలో శివుడిని ఆరాధించడం కోసం ఇసుక లింగాన్ని ప్రతిష్టించాడని పూర్వీకులు చెబుతున్నారు. పెద్ద, చిన్న వాగులు కలిసే చోట రాముడు ఇసుక లింగాన్ని ప్రతిష్టించడంతో అప్పటి నుంచి ఆప్రాంతాన్ని కూడవెల్లి వాగు అని పిలుస్తున్నారు. వాగుపక్కన రామేశ్వరంపల్లి గ్రామం ఉండడం వలన కూడవెల్లి రామలింగేశ్వరాలయంగా పిలుస్తారు. జాతర ఉత్సవాలకు దేవాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అయితే మాఘఅమావాస్య రోజున రామ చంద్రుడు వాగులో స్నాన మచారించాడు కనుక అదే రోజు భక్తులు సైతం ఆచరించి దైవ దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

అన్ని ఏర్పాట్లు చేశాం

ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వారు క్యూలైన్లో వెళ్లడానికి బారికేడ్లు ఏర్పాటు చేశాం. గుండంలో స్నానమాచరించడానికి స్నానపు గదులను సిద్ధం చేశాం. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాం. నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ప్రత్యేకించి పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశాం.

– చంద్రం ఆలయ చైర్మన్, విశ్వనాథశర్మ ఆలయ ఈఓ

ఏడాదికొకసారే దత్త దర్శనం

జాతరకు ముస్తాబైన ఆలయం

నంగునూరు(సిద్దిపేట): ప్రతి యేటా మాఘఅమావాస్య రోజున పాలమాకులలో జరిగే బండమీది జాతరకు దత్తాత్రేయుని ఆలయం ముస్తాబైంది. నాలుగు గ్రామాల శివారులో ఉన్న ఆలయాన్ని సంవత్సరానికి ఒకరోజు మాత్రమే తెరిచి సాయంత్రం మూసి వేయడం ఇక్కడి ప్రత్యేకత. ఆలయ ప్రాంగణంలో హరి నామం ఆకారంలో వెలసిన పవిత్ర గుండంలో స్నానం చేసి స్వామిని దర్శనం చేసుకుంటే మంచి జరుగుతుందని గ్రామస్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తలు చీకోటి వంశస్తులు, గ్రామస్తులు తెలిపారు.



ఆలయంలో వెలసిన దత్తాత్రేయుడు

కొట్టారు.. తిట్టారు!

అనురాగ్ యూనివర్సిటీలో చిన్నకోడూరు విద్యార్థి ఆత్మహత్యాయత్నం

- అధ్యాపకుల వేధింపులే కారణమన్న కుటుంబీకులు
- గోప్యంగా ఉంచేందుకు యత్నించిన యాజమాన్యం
- పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జ్ఞానేశ్వర్‌రెడ్డి

పోచారం: మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో బుధవారం ఓ విద్యార్థి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం కలకలం రేపింది. అధ్యాపకుల వేధింపుల కారణంగానే విద్యార్థి కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి బంధువుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామానికి చెందిన నక్కిరెడ్డి జ్ఞానేశ్వర్‌రెడ్డి ఇక్కడి అనురాగ్ యూనివర్సిటీలో బీటెక్ (సీఎస్ఈ) మొదటి సంవత్సరం చదువుతున్నాడు. నాలుగు రోజుల క్రితం వచ్చిన మొదటి సెమిస్టర్ ఫలితాల్లో నాలుగు సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడంతో జ్ఞానేశ్వర్ ఒత్తిడికి గురై ఆందోళన చెందుతున్నట్లు తోటి విద్యార్థులు గమనించారు.

అందరి ముందు అవమానించడంతో..

ఇదిలా ఉండగా.. హెయిర్ కటింగ్ చేయించుకోలేదని జ్ఞానేశ్వర్‌ను డీన్ శ్రీనివాసరావుతో పాటు ఫిజికల్ ట్రైనర్ మంగళవారం అందరి ముందు అవమానించడంతో పాటు కొట్టారు. ఇదే విషయాన్ని జ్ఞానేశ్వర్ తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి బాధను వ్యక్తం చేశాడు. రెండు రోజుల్లో యూనివర్సిటీకి వచ్చి యాజమాన్యంతో మాట్లాడతామని నచ్చచెప్పారు. కానీ.. తనకు జరిగిన అవమానం తట్టుకోలేని జ్ఞానేశ్వర్ బుధవారం మధ్యాహ్నం యూనివర్సిటీలోని సీ బ్లాక్ రెండో ఫ్లోర్ నుంచి దూకి ఆత్మహత్యా యత్నం చేశాడు. చికిత్స నిమిత్తం అతడిని యూనివర్సిటీకి చెందిన నీలిమ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు పరీక్షించి పక్కటెముకలు విరిగినట్లు చెప్పారు. విద్యార్థి ఆత్మహత్యా యత్నాన్ని గోప్యంగా ఉంచేందుకు యూనివర్సిటీ యాజమాన్యం ప్రయత్నించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పరిస్థితి విషమించే తరుణంలో సంఘటన గురించి యాజమాన్యం చెప్పడంతో కుటుంబ సభ్యులు అదేరోజు సాయంత్రానికే ఆస్పత్రికి చేరుకున్నారు. మొదటి సెమిస్టర్‌లో ఫెయిల్ అయ్యావని, కళాశాలకు క్రమం తప్పకుండా రావడంలేదని, వచ్చినా ఆలస్యంగా వస్తున్నావని ఏదో ఒక కారణం చూపించి వేధించడంతో జ్ఞానేశ్వర్ తట్టుకోలేక ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు జ్ఞానేశ్వర్ బంధువులు ఆరోపించారు. విద్యార్థులను అవమానించి, శారీరకంగా హింసించే హక్కు మీకు ఎవరిచ్చారని అధ్యాపకులను నిలదీశారు. ఆత్మహత్యా యత్నానికి కారకులైన అధ్యాపకులతో పాటు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని జ్ఞానేశ్వర్ అన్న సాత్విక్‌రెడ్డి పోచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. జ్ఞానేశ్వర్‌ను తాము కొట్టలేదని డీన్ శ్రీనివాసరావు వివరణ ఇచ్చారు. హెయిర్ కటింగ్ చేయించుకోమని ఒత్తిడి చేయలేదని ఆయన స్పష్టం చేశారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట మోసం

పటాన్‌చెరుటౌన్: సైబర్‌కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి బురిడీ వేసి వారు భారీగా నగదు కాజేశారు. ఈ సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పీజేఆర్ ఎంక్లేవ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి జనవరి 4న ట్రేడింగ్ కు సంబంధించిన మెసేజ్ వచ్చింది. లింకు ఓపెన్ చేసి తన వివరాలను నమోదు చేశాడు. అతను నగదును ఆన్‌లైన్‌లో ఇన్వెస్ట్ చేస్తూ వచ్చాడు. పెట్టుబడి, కమిషన్ చూపిస్తూ వచ్చారు. మొత్తంగా రూ.19 లక్షల 90 వేలు ఇన్వెస్ట్ చేశాడు. తాను పెట్టిన నగదు, యాప్‌లో చూపిస్తున్న రూ.80 లక్షలు ఇవ్వాలని అడగగా ఆగంతకులు స్పందించలేదు. తాను మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.